


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 4 జనవరి 2026 8 పేజీలు


## "పునర్జన్మ"నిచ్చిన "కొండగట్టు అంజన్న"కు

# మరిన్ని నిధులు తెస్తా...

- కొండగట్టులో ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..
- 35.19 కోట్లతో 96 గదులు ధర్మశాల కోసం భూమి పూజ చేసిన పవన్ కళ్యాణ్.
- ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.





**సూర్య మల్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న స్వామిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం కొండగట్టుకు సమీపంలోని జేఎన్టీయూ కళాశాల పక్కన ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద ప్రత్యేక విమానంలో దిగి ప్రత్యేక విమానంలో దిగి నేరుగా అంజన్న ఆలయానికి చేరుకొనడంతో ఆలయ ఈవో ఆలయ అర్చకులు వాయిద్యాల చప్పుళ్ల మధ్యన ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి.. టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానం 35.19 లక్షలతో 100 గదుల వసతి దీక్ష పరుల కోసం ధర్మశాల నిర్మాణం కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి కొండగట్టు ఆలయం గుట్టపైన వై జంక్షన్ (మిగతా 2లో)

## వార్తల్లో దూసుకుపోతున్న "సూర్య"

- విశ్లేషణలు,వాస్తవాలను ప్రజలకు చేరువ చేస్తున్న సూర్య
- సూర్య 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

### సమాజ పురోగతికై సూర్య వార్తలు....

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో బోనాల వెంకటేష్ 2లో



**సూర్య కరీంనగర్**

ప్రస్తుత పత్రికా ప్రపంచంలో రాజకీయ వార్తలు, సమాజ ప్రయోజనకరమైన వార్తల అందించడంలో సూర్య దినపత్రిక తనదైన శైలిలో దూసుకుపోతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ లోని సుడా కార్యాలయంలో సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ను సూర్య దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో బోనాల వెంకటేష్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు.

### ఓటరు జాబితా సవరణ

## వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శనివారం పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025 ను వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలో తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించి,100శాతం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితాలో భాగంగా 2025 వ సంవత్సరంలోని ఓటర్లను 2002 ఓటర్ జాబితాలో మ్యాపింగ్ చేయుటకు తక్కువ పురోగతిలో ఉన్న బిఎల్ఓ ల పనితీరును పరిశీలించారు. నియోజక వర్గం పరిధిలోని బూత్ స్థాయి అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ రాజయ్య , మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# “పునర్జన్మ”నిచ్చిన “కొండగట్టు అంజన్న”కు మరిన్ని నిధులు తెస్తా..

**(మొదటి పేజి తరువాయి)**



వద్ద భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గతంలో కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం కోసం వచ్చినప్పుడు వారాహి ఎన్నికలప్రచార రథంకు విద్యుత్తు షాక్ గురైనప్పుడు ప్రమాదం నుండి కొండగట్టు అంజన్న స్వామి ఆశీస్సులతో పునర్జన్మ లభించిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి నేను ఏపీ డిప్యూటీ సీఎం గా పదవిలో ఉన్నానంటే అది కొండగట్టు అంజన్న స్వామి దివ్య ఆశీస్సులు అందించడం వలన నేను ఈ స్థాయిలో ఉన్నానని చెప్పుకొచ్చారు. నా ఇలవేల్పు నాకు పునర్జన్మ ఇచ్చిన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ 35 కోట్ల19 లక్షల నిధులతో అంజన్న స్వామి సన్నిధిలో 96 గదుల వసతి దీక్షాపరుల ధర్మశాల కోసం ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కొండగట్టుకు మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ... ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు ఎండోమెంట్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజా రామయ్య జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

**- జనసేన కార్యకర్తలతో బృందావనంలో సమావేశం..**



కొండగట్టు అంజన్న స్వామి దర్శించుకున్న ఏపీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతరం కోడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ పరిధిలో ఉన్న బృందావనం రిసార్ట్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.. ఈ



సమావేశానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులను మాత్రమే బృందావన్ హోటల్లోకి పోలీసులు అనుమతించారు. దీంతో జనసేన సాధారణ కార్యకర్తలను పోలీసులు రిసార్ట్‌లోకి అనుమతించకపోవడంతో కొంతసేపు పోలీసులకు జనసేన కార్యకర్తలకు వాగ్వాదం చోటుచేసుకుంది...

**- 1100 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా..**

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన దర్శనం కోసం విచ్చేసిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు 1100 మంది పోలీస్ గస్తీతో కొండగట్టు ప్రాంగణ మంతా అడుగడుగునా నిండిపోయింది.

# వార్తల్లో దూసుకుపోతున్న “సూర్య”

**- విశ్లేషణలు,వాస్తవాలను ప్రజలకు చేరువ చేస్తున్న సూర్య**

**- సూర్య 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.**


## సమాజ పురోగతికై సూర్య వార్తలు....

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో బోనాల వెంకటేష్**

**సూర్య కరీంనగర్**



ప్రస్తుత పత్రికా ప్రపంచంలో రాజకీయ వార్తలు, సమాజ ప్రయోజనకరమైన వార్తల అందించడంలో సూర్య దినపత్రిక తనదైన శైలిలో దూసుకుపోతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ లోని సుడా కార్యాలయంలో సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ను సూర్య దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో బోనాల వెంకటేష్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.... పత్రికా రంగంలో సూర్య దినపత్రికది ఒక ప్రత్యేక ఒరవడి ఉందని అన్నారు. రాజకీయ వార్తలు అందించడంలోగాని, రాజకీయ విశ్లేషణలు చేయడంలో గాని, సమాజ పరిస్థితులను అవగతం చేసుకొని వాటిని ప్రజలకు చేరువ చేయడంలో సూర్య దినపత్రిక చేస్తున్న సాహసం ప్రశంసనీయమని అన్నారు. ఓటర్ల జాబితాలో తప్పొప్పుల గురించి గానీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో నడుస్తున్న తీరును గాని, త్వరలో జరగబోయే పురపాలక సంఘం ఎన్నికల విశ్లేషణలో గాని సూర్య దినపత్రిక ఇతర పత్రికల కన్నా భిన్నంగా వార్తా కథనాలు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు సూర్య వారధిగా ఉందని, ఇటు అధికారులకు ప్రజలకు మధ్య సమస్యల అను ఏకరువు పెడుతూ వాటి పరిష్కారంలో సహాయం చేస్తుందన్నారు. సూర్య దినపత్రిక 19 సంవత్సరాలుగా సమాజానికి చేస్తున్న సేవలను ఆయన గుర్తు చేశారు. మరిన్ని వార్షికోత్సవాలు చేసుకుని ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సూర్య దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో బోనాల వెంకటేష్ మాట్లాడుతూ.... సూర్య దినపత్రిక ప్రజలకు వార్తల అందించడంలో తనదైన ముద్ర వేసుకుందన్నారు. రాజకీయ వార్తలు అందించడంలో సూర్య రాస్తున్న వార్తలు రాజకీయ వర్గాల్లో ఆలోచనలు రేకెత్తిస్తున్నాయని అన్నారు. సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పత్రికల ద్వారా ప్రచురింపజేసి వాటిని అధికా రులు పరిష్కారం చేయించడంలో సూర్యతన వంతు సామాజిక బాధ్యతగా భావించి వార్తలు అందిస్తుందని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ప్రజలు పాఠకులు అందిస్తున్న ప్రోత్సాహంతో మరిన్ని మంచి మంచి వార్తలు విశ్లేషణలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సూర్య ఆర్సి ఇంచార్జ్ పరాంకుశం కిరణ్ కుమార్, మానకొండూర్ రిపోర్టర్ గణేష్, కరీంనగర్ ఫోటోగ్రాఫర్ రంజిత్, డెస్క్ ఇంచార్జి మహేష్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.





## సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**- క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిడిఓ లచ్చాలు**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల ఎంపిడిఓ కార్యాలయం లో శనివారం ఎంపిడిఓ లచ్చాలు సూర్య నేటి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... వాస్తవాలను నిర్భయంగా, నిస్వార్ధంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల పక్షంగా నిలుస్తున్న సూర్య నేటి దినపత్రిక అందరి ప్రేమాభిమానాలతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లచ్చాలు, సూపరిండెంట్ వినోద్, జూనియర్ అసిస్టెంట్ ఖలీల్, ఏపీఓ ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## బాలికల విద్య కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహిళల విద్యకోసం కృషిచేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించా



లని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించిందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను, అంగన్వాడి ఉపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త మల్లేశం , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయి పూలే పాత్ర చిరస్మరణీయం

**: అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జ్ డీఈఓ అశ్విని తానాజీ వాకడే మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయి పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆమె కృషి వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశ్విని వాకడే మాట్లాడుతూ బాలికల విద్యకు బాటలు వేసిన తొలి మహిళగా సావిత్రిబాయి పూలే ఆదర్శంగా నిలిచారని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## - డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్




**సూర్య రాజన్న సిరిసిల్ల.**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సాహంతో పాల్గొని, సిరిసిల్ల మున్సిపాలిటీపై పార్టీ జెండా ఎగురవేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే ఆశావాహ అభ్యర్థుల వివరాలు తెలుసుకోవడంతో పాటు వారి సూచనలు సలహాలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే ఆయుధాలుగా ఎన్నికల్లో పోరాడాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500లకే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి ప్రభుత్వ పథకాలను 39 వార్డుల్లోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని నేతన్నల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన, గత ప్రభుత్వం పెట్టిన వందల కోట్ల బకాయిలను కాంగ్రెస్ చెల్లించిందన్నారు. వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి యారన్ డిపో, కార్మికుల కోసం ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.

**- గెలుపు గుర్రాలకే టికెట్లు**
గెలుపు అవకాశాలున్న అభ్యర్థులనే కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపిక చేస్తామని, పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.నేటి నుంచే వార్డుల్లో ప్రచారం మొదలుపెట్టాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో 85 శాతం విజయం సాధించిన స్పూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్, మూడపల్లి పది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



**సూర్య చందుర్తి**
ప్రధాని మోదీ కానుకగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న ఉచిత సైకిళ్లను నర్సింగాపూర్, మూడపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు శనివారం పంపిణీ చేయడం జరిగింది పదవ తరగతి చదువుతున్న కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు బీజేపీ శ్రేణులు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మోదీ కిట్ పేరుతో సహాయాన్ని అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పది వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన కోసమే ఎంపి బండి సంజయ్ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు ఎక్కువశాతం విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవనాన్ని కొనసాగించేవారు ఎక్కువ ఉన్నారని అలాంటి వారు తమ పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని విద్యార్థుల పరీక్ష ఫీజు ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిరయించుకున్నట్లు ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి సంజయ్‌కుమార్‌కు రిటర్న్‌గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, జితేందర్, మల్లేశం,సర్పంచ్‌లు మరాఠి మాలిక్,చిలుక అంజి బాబు, గంగస్వామి ఉప సర్పంచ్‌లు జీవన్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, పొంచెట్టి రాకేష్,పెరుక గంగరాజు, చింత కుంట గంగాధర్, తిరుమల్ రెడ్డి, కమలాకర్ సాగర్, పెరుక రంజిత్, మల్లేశం, నాయకులు హనుమయ్య చారి, కుసుంబ లింగారావు, రాజు, పత్తిపాక శ్రీనివాస్, పాటి సుధాకర్, దివ్యసాగర్, మహేందర్ రెడ్డి, బందెల వెంకటేష్, జీవన్ మరియు వార్డ్ మెంబెర్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలు దూరం

## - జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్



**సూర్య,ఇల్లంతకుంట**
రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ పేర్కొన్నారు.శనివారం ఇల్లంత కుంట మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండడంతో పాటు జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను నడిపేవారు హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో వెళ్ల కూడదన్నారు.జీవితం అమూల్యమైనదని అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని సూచించారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయిన వారు అనేకమంది ఉన్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన అనంతరమే తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వాలన్నారు. అధిక వేగం ప్రాణాల మీదికి తెస్తుందని. ఇంట్లో తమకోసం ఎదురు చూసేవారు ఉన్నారని వాహనదారులు గుర్తుంచుకోవాలన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పాఠశాల స్థాయిలోనే వాహనాలు నడుపుతున్న విద్యార్థులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ పాఠశాల నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్టిఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, సర్పంచ్ మామిడి రాజు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయిని ప్రేమలత, మోటార్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయ తనిఖీ అధికారులు రజిని, పృథ్వీరాజ్ వర్మల తో పాటు జిల్లా పరిషత్ పాఠశాల, వాణి నికేతన్, వివేకానంద పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# క్రాంతిదర్శి సావిత్రి బాయి పూలే

- గర్జనపల్లి పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి
- కేక్ కట్ చేసి సంబరాలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు మంజుల, కవితలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్,సుల్తాన్ శ్రీనివాస్,రవి,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- యంగ్ లయన్స్ క్లబ్ రూ. 12,51 లు అందజేత

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఈరగాని మురళి ఇటీవల మరణించాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి...శనివారం యంగ్ లయన్స్ క్లబ్ యూత్ ద్వారా రూ.12,511లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



మండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలలను ధైర్యంగా నిర్వహించి బాలికల కోసం పాఠశాలలను స్థాపించారన్నారు. సావిత్రిబాయి స్వయంగా స్త్రీలలో చైతన్యాన్ని పెంపొందించేందుకు మహిళా సేవ మండల ని కూడా ప్రారంభించారు.సావిత్రి పూలే జీవితంలో ఉపాధ్యాయులకు సామాజిక కార్యకర్తలకు ఒక నిరంతర స్పూర్తి అని కొనియాడారు. అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు దిద్దలేని అజ్ఞానం మూఢనమ్మకాలతో రాజ్యమేలుతున్న అంధకార యుగంలో 1848 జనవరి 1న బాలికల పాఠశాలలను ప్రారంభించారు. తన కృషి వల్ల విద్య నేడు ఎందరికో ఆదర్శప్రాయంగా మారిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారిందన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లా ఆర్టిఏ మెంబర్ కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

**సూర్య, ఇల్లంతకుంట**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రానికి విచ్చేసిన రాజన్న సిరిసిల్ల ఆర్ టీ ఎ మెంబెర్ సంగీతం శ్రీనాథ్‌ను శనివారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాగందుల ప్రసాద్,మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ డైరెక్టర్ మచ్చ రాజేశం,మైనర్టీ అధ్యక్షులు జమాల్, యువ నాయకులు తిప్పరపు వంశీ, సుదీర్, సోషల్ మీడియా అధ్యక్షులు కాసుపాక రమేష్ పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 4 జనవరి 2026


## మున్సిపల్ ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మున్సిపల్ ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాలని జగిత్యాల రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయ ఏవోకు భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు శనివారం వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుత రానున్న మున్సిపల్ ఎన్నికల నేపద్యంలో జగిత్యాల మున్సిపల్ అధికారుల రూపొందించిన ఓటరు జాబితా తప్పుల తడకగా ఉంది అధికారుల తప్పిదంతో ఆరు కిలోమీటర్ల దూరంలో గ్రామంలో ఉండాల్సిన ఓటర్లు పట్టణంలోకి వచ్చారు. ఓటరు జాబితాపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేసున్నారు. జగిత్యాల పట్టణంలో ఇదివరకు 48 వార్డులు ఉండగా వాటిని 50 వార్డులకు పెంచారు. వాటి హద్దులు కూడా ఏర్పాటు చేసి తుది నోటిఫికేషన్ వెలువరించారు. ప్రస్తుతం జగిత్యాల మున్సిపల్లో 50 వార్డులలో 96,410 ఓటర్లు ఉండగా, 149 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి జాబితాను మున్సిపల్ కార్యాలయంతో పాటు వివిధ కార్యాలయాలలో ముసాయిదా జాబితాను ప్రకటించారు. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ పంచాయతీలో ఉన్న 100 మంది ఓటర్లను సుమారు 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 19 వార్డు శంకులపల్లి ప్రాంతంలో చేర్చారు. పలు వార్డుల్లో ఓట్లను తొలగించి వేరే ప్రాంతానికి చెందిన వారిని కొన్ని వార్డులో చూపారు. రెండు ఇళ్లు పక్కపక్కనే ఉంటే ఓ ఇంటిని ఈ వార్డులో చూపగా మరో ఇంటిని మరో వార్డులో చూపారు. ఇక ధర్మపురి రోడ్డులో ఉన్న వార్డుల లో అయితే ఎన్నో ఏళ్లు ఆయా వార్డులను జాతీయ రహదారి విడ దీస్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం రోడ్డుకు అవతలివైపు విజయపురి కాలనీకి చెందిన మరో వార్డులో ఉన్న ఓటర్లను మిషన్ కాంపౌండ్లో, మిషన్ కాంపౌండ్లో ఉన్న ఓటర్లను విజయపురి కాలనీలో చూపించారు. ఇక ధరూర్ క్యాంపులోని 12 వార్డులో ధరూర్ గ్రామానికి చెందిన సుమారు 80 మంది ఓటర్లతో పాటు కరీంనగర్ రోడ్డు అవతల 8వ వార్డులో ఉండే గోత్రాల కాలనీకి చెందిన 40 మం ది ఓటర్లను చేర్చారు. 50 వార్డులలో సగానికి పైగా తప్పుల తడకగానే ఓటరు జాబితా రూపొందించినట్లు తెలుస్తోంది. ఓటరు జాబితాను సవరించి ఎన్నికలు నిర్వహించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కషినాధం, పుప్పల సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులూ మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా సామజిక సమర్సత అధ్యక్షులు చిట్ల గంగాధర్, వేముల దేవరజం, ఎడమల వెంకట్ రెడ్డి,నాయిని సంజీవ్ రావు, దోనకంటి రాజేశ్వర్ రావు,పరాంకుశం నరేందర్, కే కృష, సిరిపురం గంగారం కొత్తకొండ బలాన్న, న్యాయవాది అనుమాండ్ల బుజంగం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు విద్య,రాజకీయ,సామాజిక రంగాల్లో రాణించాలి

### - మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో మహిళలకు ఘన సత్కారం

**సూర్య,రాయికల్**





మహిళలు విద్య,రాజకీయ,సామాజిక సేవా రంగాల్లో రాణించాలని రామాజిపేట మాజీ సర్పంచ్,రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి అన్నారు. మండలం లోని రామాజిపేట గ్రామ రామాలయ కళ్యాణ మండపంలో మాజీ సర్పంచ్ వాసరి రవి ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా ఎన్నికైన మహిళ వార్డు సభ్యులను,ఐకేపీ మహిళ సంఘ ప్రతి నిధులను, సి.ఎలను, ఎ.ఎన్.ఎమ్, ఆశ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గ్రామ స్థాయిలో ప్రజలకు విశిష్ట సేవలు అందించడం శుభ పరిణామం అని,ప్రతి ఒక్క మహిళ తమ పిల్లలను విద్య,సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లో రాణించే విధంగా తీర్చి దిద్దాలని, సావిత్రి బాయి పూలే,ఝన్సీ రాణి లాంటి స్త్రీ మూర్తులను ఆదర్శ వంతంగా తీసుకోవాలని అన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం దక్కినప్పుడే గ్రామాలు అబివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు.అనంతరం మహిళా ప్రతి నిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్,ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు ఇద్దం మమత తిరపతి రెడ్డి,మర్రి కళ్యాణి తిరుపతి యాదవ్, జల, కంటే భూమేష్,ఐకేపీ సి.ఎలు కవిత,రఫియా, ఎ.ఎన్.ఏం జలజ,ఆశ కార్యకర్తలు నాగిరెడ్డి లత,సూర మమత,పడిగెలా లావణ్య,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,గ్రామ నాయకులు దుగ్యాల లక్ష్మీపతి రావు,బేతి వంశీ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి,విజయ్ మహిళలు పాల్గొన్నారు.

## మహిళా లోకానికే ఆదర్శం సావిత్రీబాయి పూలే

### - తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళా లోకానికే సావిత్రీబాయి పూలే ఆదర్శమని తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిరయించగా ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఉపాధ్యాయులకు సత్కరించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తేవడమే కాకుండా గొప్ప రచయిత, సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరం తరం కృషి చేసిన మాతృమూర్తి సావిత్రీబాయి పూలే అని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కొనియా డారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాజీ కౌన్సిలర్ మేక పద్మా వతీ పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి పాటల మాణిక్యాలకు ఘన సన్మానం

**సూర్య జగిత్యాల అర్బన్**



మన మట్టి వాసనను, జానపద సంస్కృతిని తమ పాటల ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తూ, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన జగి త్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన నక్క లక్ష్మిలు నక్క గంగవ్వలను గ్రామ సర్పంచ్ పోన్ శెట్టి మహేష్ ఘనంగా సన్మానించారు. వారి ప్రతిభను గుర్తించిన సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ వార్డు సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్ మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుతూ, మన సంస్కృతిని భావితరాలకు అందిస్తున్న ఇలాంటి కళాకారులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యతని కొనియాడారు. గ్రామీణ కళాకారుల అభివ ృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్బంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్, వార్డు సభ్యులు అరికెళ్ల నవీన, ప్రశాంత్, శెట్టి లక్ష్మి రవీందర్, మారిశెట్టి సంధ్య రాజు, ముత్తునూరి రాయమల్లు, సట్టా నరసయ్య, కందుల లాస్య శేఖర్ గౌడ్, బండారి సంజీవ్, గర్వందుల కళ్యాణి జలంధర్ గౌడ్, రాజుల గంగారాం,గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల బాల బాలికల వసతి గృహాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డును మంత్రికి, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్కు అందజేశారు. గ్రీటింగ్ కార్డు స్వయంగా తయారు చేసిన విద్యార్థులను, ప్రోత్సహించిన వసతిగృహ సంక్షేమ అధికారులను మంత్రి, కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సీసి కెమెరా ఏర్పాటు

**సూర్య మల్లాపూర్**



మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సర్పంచ్ ఎలేటి వెంకట్ రెడ్డి సీసి కెమెరా ఏర్పాటు చేయగా దాత తోకల శ్రీనివాస్ వైఫై సౌకర్యం కల్పించారు.ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. సీసీ కెమెరాల వల్ల పాఠశాల భద్రతా, ఉపాధ్యాయులు సమయపాలన పాటించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజుకుమార్, కార్యదర్శి బాలచందర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దంత వైద్య పరీక్షలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీను నాయక్ విద్యార్థులకు శనివారం ఉచితంగా దంత పరీక్షలను నిర్వహించారు. వారు దంత సమస్యలున్న విద్యార్థులకు ఉచితంగా మందులు, పేస్టులు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాలలోని 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు డి.చంద్రకళ, సీనియర్ ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శ్రీను నాయక్కి పాఠశాల బృందం కృతజ్ఞతలు తెలియజేశారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య మెట్పల్లి**

మండలంలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు సావిత్రిబాయి పూలే జీవన విధానంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ నాగమణి, ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మ లత, నాగన్న, భీమన్న, జ్యోతి, లక్ష్మి, సొప్పరి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆయుధం అప్పగించి.. రాజ్యాంగం స్వీకరించి

**- లొంగిపోయిన కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ - మూడు దశాబ్దాల ప్రస్థానానికి స్వస్తి**
**- సతీ సమేతంగా లొంగుబాటు - కంకణాల స్వగ్రామం కిష్టంపేట్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత లొంగిపోయాడు. ఇప్పటికే వరుస లొంగుబాట్లతో ఎదురు దెబ్బలు తగులుతున్న మావోయిస్టు పార్టీకి శనివారం పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాం పూర్ మండలం కిష్టంపేట్ గ్రామానికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ తన భార్య ఆ దూరి ఈశ్వరి తో మావోయిస్టు పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలంగాణ డిజిపి శశిధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట్ గ్రామానికి చెందిన కంకణాల రాజిరెడ్డి, అలియాస్ వెంకటేష్, అతని భార్య ఆదూరి ఈశ్వరి అలియాస్ రాముకో తో కలిసి శనివారం డీజీపీ శశిధర్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. అజ్ఞాతంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం అరిలోవ గ్రామానికి చెందిన ఆదూరి ఈశ్వరి అలియాస్ రాముకో ను పెళ్లి చేసుకున్నట్లు సమాచారం శనివారం సతి సమేతంగా లొంగిపోయారు. ఆయనకు ప్రస్తుతం సుమారు 54 సంవత్సరాలు. ఆయన తల్లితండ్రులు కంకణాల వీరమ్మ- బాల్ రెడ్డి, నలుగురు అన్నదమ్ములు, రాజిరెడ్డి కనిష్ట చిన్న పుత్రుడు, ఇద్దరు అక్కయ్యలు ఉన్నారు.



**కాల్వ శ్రీరాంపూర్ లో 10వ తరగతి**

కంకణాల రాజు రెడ్డి తన స్వగ్రామం కిష్టంపేట లో ఐదవ తరగతి వరకు చదివారు, 6 నుండి 10 వరకు కాల్వ శ్రీరాంపూర్ హైస్కూల్లో చదివారు, ఫ్రెండ్ షిప్ ప్రభావంతో పక్క గ్రామం జగ్గయ్య పల్లె గ్రామానికి చెందిన అలుగువెల్లి మల్లారెడ్డి అప్పుడు పీపుల్స్ వారు పార్టీలో పని చేసేవారు వారే గాకుండా కిష్టంపేట గ్రామానికి చెందిన పల్లెర్ల తిరుమలేష్, పల్లెర్ల మొగిలి ల ప్రభావంతో ఆకర్షితులై 1995 ఉగాది పండుగ రోజు మావోయిస్టు పార్టీలోకి వెళ్లిపోయారు.

**భూమిని తోబుట్టులకు పంచి**

తనకున్న ఆరు ఎకరాల భూమిని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో చర్చలకు వచ్చి ముగ్గురు అన్నయ్యలకు ఇద్దరు అక్కయ్యలకు తల ఎకరం చొప్పున భూమిని పంచిపెట్టి వెళ్లారు. ప్రస్తుతము మావోయిస్టు పార్టీలోనే విశాఖపట్నం ఏరియా కు చెందిన మహిళ అడ్వకేట్ ఆ దూరి ఈశ్వరి అలియాస్ రామ్ కోను పెళ్లి చేసుకున్నట్లు సమాచారము. అతనిపై రివార్డు 20 లక్షల రూపాయలు ఉంది. ఖమ్మం మహబూబాబాద్ మహాదేవపూర్ మంథని ములుగు ఏరియా కమిటీ కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా పనిచేస్తున్నారు. 2007లో కంకణాల రాజిరెడ్డి తండ్రి బాల్ రెడ్డి మృతి చెందారు. తల్లి వీరమ్మ ప్రస్తుతము కిష్టంపేట్ లోనే నివాసం ఉంటుంది. గతంలో పలుమార్లు ఎన్కౌంటర్లలో చాకచౌక్యంగా తప్పించుకున్నారు.

**మూడు దశాబ్దాలకు తెర**

గత మూడు దశాబ్దాల క్రితం మిత్రుల సాన్నిత్యంతో విప్లవ భావాలకు ఆకర్షితులై మావోయిస్టు పార్టీ వైపు అడుగులు వేశారు. మూడు దశాబ్దాలకు పైగా అజ్ఞాతంలో ఉన్న ఆయన లొంగుబాటు పెద్దపెల్లి జిల్లా, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో చర్చనీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీలో మిలి టెంటుగా, దళ కమాండర్ గా, అజ్ఞాతంలో అనేక సవాళ్లను ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యారు.

**రాజన్న ఇంటికొచ్చుడు సంతోషం**



రాజి రెడ్డి మాతృమూర్తి వీరమ్మ. మా రాజన్న మళ్లీ ఇంటికొచ్చుడు ఎంతో సంతోషంగా ఉంది. మళ్లీ నేను రాజన్నను చూస్తాను లేదో అనుకున్నాను. పోలీసు లకు, మావోయిస్టు లకు ఎదురు కాల్పులు జరిగినప్పుడల్లా మా రాజన్న లేదని తెలిసినప్పుడు సంతోషపడే దాన్ని. నా వద్దకు పోలీసులు, విలేకరులు వచ్చినప్పుడు చాలాసార్లు రాజన్న ఇంటికి రావాలని కోరాను అది నెరవేరింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**




భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ కే.లక్ష్మీనర్సయ్య పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే పడిన శ్రమను విద్యార్థులకు గుర్తు చేశారు. భారత దేశపు చదువుల తల్లి అని , అదే స్పూర్తితో మనం అంతా కలిసి ముందుకు కొనసాగాలని , దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బి.మురళీ, డాక్టర్ నారాయణ మరియు మంజీర్ జఫ్రీ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ కుమార్,డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, డాక్టర్ తిరుపతి, కే.సునీత, షకుర్, అంజయ్య, సునీత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరిక కుల సంఘం మండల అధ్యక్షులుగా అక్కల నారాయణ

**సూర్య ముత్తారం**



పెరిక కుల సంఘం మండల అధ్యక్షులుగా అక్కల నారాయణ. ముత్తారం మండల అధ్యక్షులుగా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్ నియామక పత్రం అందజేశారు. తనను నియమించినందుకు పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందుల ఆనంద్, ఉపాధ్యక్షుడు అల్లం తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ దొమ్మటి రాజులకు అక్కల నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కల నారాయణ మాట్లాడుతూ పెరిక కుల సంఘ అభివృద్ధికి, కుల బాంధవులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పెరిక కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీలతో కలిసి పనిచేస్తూ ముందుకు సాగుతానన్నారు.

## అర్హులైన చేనేత కార్మికులకు రెండు లక్షల రుణమాఫీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో అర్హులైన ఇద్దరు చేనేత కార్మికులకు రెండు లక్షల రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసినట్లు కరీంనగర్ చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు జి. రాఘవరావు శనివారం తెలిపారు. 2014 ఏప్రిల్ 1వ తేదీ నుండి 2024 మార్చి 31 వరకు చేనేత కార్మికుల సంక్షేమం సంబంధించి వర్కింగ్ క్యాపిటల్ నిమిత్తం వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం చేనేత రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో శ్రీ వెంకటేశ్వర సహకార సంఘం కనుకులకు చెందిన ఇద్దరు చేనేత కార్మికులు రెండు లక్షల రూపాయలను చేనేత రుణమాఫీ కొరకు కలెక్టర్ ప్రతిపాదన పంపగా ప్రభుత్వం వాటిని పరిశీలించి రెండు మంది చేనేత కార్మికులకు రెండు లక్షల రూపాయల చేనేత రుథ మాఫీ నిధులను కార్మికుల బ్రాంచ్ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## గొర్రెకు, మేకలు నట్టల నివారణ మందుల పంపిణి

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు గ్రామం లో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పశువైద్యురాలు ఝాన్సీ తెలిపారు.అందు లో భాగంగా 620 పశువులు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు అందజేశామని చెప్పారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కప్పల ప్రవీణ్ ,ఉప సర్పంచ్ ముంజం నరేష్, యాదవ సంఘం నాయకులు, గోపాల మిత్ర సమ్మయ్య, వెటర్నరీ అసిస్టెంట్ శంకర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీ విద్య, హక్కుల సాధన కోసం ఎంతగానో కృషిచేసిన సావిత్రిబాయి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




సావిత్రిబాయి పూలే మన దేశ మొట్టమొదటి మహిళా టీచర్ అని శ్రీవిద్య హక్కుల సాధన కోసం తన జీవితాంతం కృషి చేశారని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పట్టణంలోని గాయత్రీ విద్యా నికేతన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి ఉపాధ్యాయ వృత్తిని సమాజ మార్పునకు శక్తిమంతమైన సాధనంగా భావించారన్నారు. సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారని, నేటి మహిళా ఉపాధ్యాయులకు ఆమె మార్గదర్శి అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత దూరదర్శన్ ఉద్యోగి రమణ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గోల్డీ బాల్బీర్ కౌర్

**సూర్య సుల్తానాబాద్**



భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రి భాయి పూలే 195 వ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అడిటోరియంలో ఏర్పాటు చేసిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్ ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రిన్సిపాల్ గోల్డీ బాల్బీర్ కౌర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ శారద, డిఐఈఓ కల్పన, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ రంగారెడ్డి, ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతీ వేడుకలు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం కేంద్రములో శనివారం రోజున సావిత్రిబాయి పూలే 195 వ,జయంతీ సందర్భంగా సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యములో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచి ప్రవీణ్ మాట్లాడుతూ చదువుకు దూరంగా ఉన్న మహిళల కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం మరువ లేనిది అన్నారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ ముంజం నరేష్ ,వాట్సఅప్ లు కార్తీక్ ,సంజీవ్ కుమార్ ,వినోద్ ,అడ్డగుంట తిరుపతి ,మనోహర్ రావు ,అడ్డగుంట తిరుపతి ,మహేందర్ ,సుధాకర్ రెడ్డి ,సత్యనారాయణ ,శ్రీని వాస్, దుర్గయ్య,కొమురవెల్లి,అనిల్ ,ప్రదీప్ ,అజయ్ ,సురేష్ ,సుమన్, బాలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయించండి

**సూర్య ఎలిగేడు**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా కార్యదర్శులు కృషి చేయాలని ఎం పి డి వో భాస్కర్ రావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం లో వివిధ శాఖ ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎంపీడీవో భాస్కరరావు మాట్లాడుతూ. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయించాలని,ఎన్నికల అభ్యర్థుల వ్యయల పట్టిక సమర్పించాలని కోరారు. జల జీవన మిషన్ పనులపై సుదీరెంగా సూచనలు చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు రాబోయే జీవన్ కోసం నర్సులకు మట్టి 100శాతం సమకూర్చాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ఎంపీ ఓ బి.కిరణ్, పి ఆర్ ఏఈ బి.రవీంద్రనాథ్, ఏపీఓ జి సదనదం, హౌసింగ్ ఎఇ ఎ.సాహిత్య, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య ఎలిగేడు**

సుల్తాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పధానోపాధ్యాయులు మాట్లాడుతూ, చదువుకు దూరంగా ఉన్న మహిళల కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. అంటరానితనం, స్త్రీ విద్య వంటి సామాజిక అంశాలపై ఆమె చూపిన ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని



పేర్కొన్నారు. ఆమె వేసిన బాటలోనే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, విద్యార్థులందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. విద్య లేకపోతే మనిషికి వివేకం ఉండదని వివేకం లేకపోతే వికాసం ఉండదని అటువంటి వికాసాన్ని మహిళలకు అందించిన ధ్రువతార సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ఈ సందరరేగా హై స్కూల్, ప్రైమరీ స్కూల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు రేవెల్లి పద్మ, పి. భారతి ,సిహెచ్ స్రవంతి , ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు దీప లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, సుల్తాన్పూర్ హై స్కూల్ హెడ్మాస్టర్ నరేంద్ర చారి పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చివరగా, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



సావిత్రి బాయి పూలే 195వ జయంతి వేడుకలు మండలంలోని ఉండేడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో, విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, సిహెచ్ శంకర్, జి శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు, 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభి ంచిన మ్మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని, వారినీ కొనియాడి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



సూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస మరియు వ ృత్తి విద్యా శిక్షణ కేంద్రంలో టిజిపిఏజిల్లా అధ్యక్షులు శిలుముల సంజీవ్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా విద్యావేత్త, అణగారిన వర్గాల అభ్యుదయానికి అంకితమైన మహొన్నత సామాజిక సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిజిపిఏ రాష్ట్ర నాయకులు దార మధు,జిల్లా ఉపాధ్యక్షులు సుంచు మల్లేశం, గుమ్మడి కుమారస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి లంక దాసరి భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి గుండేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను మర్యాదపూర్వకంగా కలసిన ఆరేపల్లి సర్పంచ్ మోహన్ రావు

**సూర్య. ఇల్లంతకుంట.**



మండలస్థాయి అధికారులను ఆరేపల్లి గ్రామ సర్పంచ్ మరిజ మోహన్ రావు మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు.తహసిల్దార్ ఎం ఎ ఫారూక్, ఎంపీడీఓ శశికళ, ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ లను కలిసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుడికందుల భూమి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బుర్ర సూర్య గౌడ్, నాయకులు బుర్ర స్వామి చరణ్, మరిజ మణికంఠ తదితరులున్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండలంలోని కొండాపూర్ గ్రామ ంలో జెడ్పి హెచ్ ఎస్ హైస్కూల్లో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా గవర్నమెంట్ ప్లీడర్ కరీంనగర్ కోర్టు జనగామ నరేష్ హాజరై, ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి,హెడ్మాస్టర్ మల్లికార్జున్ ఉపాధ్యాయులు లచ్చయ్య రవీందర్ సంపత్ వనిత అడ్వకేట్ లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం

**సూర్య. ఇల్లంతకుంట**



నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రేమలత తొలిపలికులు అందిస్తూ తమ పాఠశాలలో 211 మంది విద్యార్థులు వివిధ గ్రామాల నుండి వస్తూ చదువుతున్నారని, వారికి గుణాత్మక విద్య అందిస్తూ, వివిధ అంశాలలో తరీదు ఇస్తూ ఈ పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్,ఆటల పోటీలలో వివిధ సబ్జెక్టుల టాలెంట్ టెస్టులలో జిల్లా మరియు రాష్ట్రస్థాయిలకు ఎంపిక కాపాడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఉన్న సమస్యలు కోతుల బెడద, క్రీడా ప్రాంగణం సమస్య గురించి పాలక వర్గం ద ృష్టికి తీసుకువచ్చారు.సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన భౌతిక సౌకర్యాలను కల్పించుటకు,సమస్యలను పాలక వర్గం లో చర్చించి పరిష్కరించుటకు తమ వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర,ఆర్.రమణారెడ్డి, ఎస్.మధుసూదన్ రావు ,ఎం.లత, పి.అనిల్ కుమార్,పి.సునీత,సి.హెచ్. సంపత్ రావ్,వి.సరిత,ఫయాజ్ మొహమ్మద్, ఎస్.సుజాత దేవి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత దేశంలో మహిళలకు చదువులు చెప్పిన మహనీయులు సావిత్రి బాయి పూలే

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్

**సూర్య.ఇల్లంతకుంట**

సామాజిక విప్లవకారిణి, భారత దేశంలో మహిళలకు చదువులు సెప్పిన మహనీయులు సావిత్రి బాయి పూలే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శి మంద అనిల్ కుమార్ పేర్కొన్నారు.శనివారం మండలం లోని వెంకట్రావుపల్లె గ్రామ శాఖ మంద అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి పునస్కరించుకొని స్థానిక ( అంబేద్కర్, మహాత్మా



గాంధీ, తెలంగాణ తల్లి) చౌరస్తాలో "సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి" ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనగోని అవినాష్, వార్డు సభ్యులు మంద బాలయ్య, జెట్టి నాగరాజు, మంద అనిల్, మరియు గ్రామ పెద్దలు ఐరెడ్డి రవీందర్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, మంద లింగం, దుద్దేడ బాల గౌడ్,మంద రాములు మామిండ్ల కనకరాజు, నల్ల శ్రీహరి, ఎంద్ర యాదగిరి, భూమి రెడ్డి, ఎంద్ర చందన్,నర్సయ్య,మొగిలి, గొల్లపల్లి మల్లయ్య,కనుకరెడ్డి,రాజలింగం,రాజేశం,మహేష్, శ్రావణ్, నిఖిల్ పాల్గొన్నారు.

## మహిళా విద్యాప్రదాత సావిత్రీబాయి పూలే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళా విముక్తిని కలంతో ప్రశ్నించిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని టీ బీసీ జేఏసీ,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ సమావేశ మందిరం లో సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే 195 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మహిళా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు హరి అశోక్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంతరెడ్డి,టీ బీసీ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, వివిధ సంఘాల ప్రతినిధులు విశ్వనాథము,అశోక్ రావు, ఎండి.యాకూబ్, ప్రకాశ్ రావు,సంజీవ రావు,సింహారాజు బుచ్చిబాబు,ఎమ్.డి ఎక్బాల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజా తహశీల్దార్ గా రాజమనోహర్ రెడ్డి పేరొందారని టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ సమావేశ మందిరంలో 2025 డిసెంబర్ 31 న జన్నారం లో తహశీల్దార్ గా రిటైర్ అయిన జగిత్యాల నివాసి రాజ మనోహర్ రెడ్డిని టీ పెన్షనర్స్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా సంఘాలు ఆత్మీయ సన్మాన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్,రూరల్ తహశీల్దార్ వరందన్ లు మాట్లాడుతూ రాజ్ మనోహర్ రెడ్డి తన పదవీకాలంలో ప్రజలకు సత్వర సేవలు అందించి ఉన్నతాధికారుల అభినందనలు పొందారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,డిప్యూటీ తహశీల్దార్ అరుణ్ కుమార్,ఎమ్.డి.యాకూబ్,అశోక్ రావు, ప్రకాష్ రావు,ఎమ్.డి.ఎక్బాల్, నాయిని సంజీవ్ రావు,సింగం గంగాధర్,వేముల దేవరాజం, ప్రసాద్ ,బుచ్చిబాబు,బాలయ్య, గంగారామ్,శ్రీమంజరి,సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**సూర్య మల్లాపూర్**



గరిణులు, బాలింతలతో పాటుగా అయిదేళ్ల లోపు చిన్నారులు పోషకాహారం తీసుకోవడం ద్వారానే సంపూర ఆరోగ్యవంతులుగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్విని అన్నారు. మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలేటి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ తోట రాజకుమార్, పంచాయతీ కార్యదర్శి బాలచందర్, ఎంఎల్ హెచ్ పి దీప్తి, అంగన్వాడీ టీచర్లు రజీత, సంతోషిణి, స్థానిక నాయకులు సందిప్, పవన్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గోల్డీ బాల్బీర్ కౌర్

**సూర్య సుల్తానాబాద్**

భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యా యురాలు శ్రీమతి సావిత్రి భాయి పూలే 195 వ జయంతిని పురస్కరి ంచుకుని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అడిటోరియంలో ఏర్పాటు చేసిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బిర్ కౌర్ ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు అవార్డు అందుకు న్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రిన్సిపాల్ గోల్డీ బాల్బిర్ కౌర్ ను ఘనంగా సన్మానించారు.

# గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



గ్రామాభివృద్ధి అనేది కేవలం ఒకరితో సాధ్యం కాదని, ప్రజలందరి ఐక్యత, సలహాలతోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని సర్పంచ్ సోమ కుమార్ పేర్కొన్నారు. మండలం లోని రాగినేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ సోమ కుమార్ అధ్యక్షతన మొదటి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువత, మహిళా సంఘాలు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ సమస్యలపై చర్చించారు.

**- గ్రామసభలో ముఖ్యాంశాలు**

**- కోతుల సమస్యపై చర్చ...**

గ్రామస్తులు ప్రధానంగా కోతుల బెడద గురించి సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సర్పంచ్ స్పందిస్తూ, ఇప్పటికే ఈ సమస్య తీవ్రతను గుర్తించామని, త్వరలోనే అటవీ శాఖ అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

**- బడ్జెట్ ఇబ్బందులు...**

ప్రస్తుతం పంచాయతీలో బడ్జెట్ లేని విషయాన్ని సర్పంచ్ ప్రజలకు వివరించారు. నిధులు రాగానే కోతుల నివారణకు, ఇతర పెండింగ్ పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.

**- దాతలకు పిలుపు...**

ప్రభుత్వ నిధులు వచ్చే వరకు వేచి చూడకుండా, గ్రామాభివృద్ధిపై మక్కువ ఉన్న దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

**- సమస్యల పరిష్కారం...**

గ్రామంలో ఉన్న తాగునీరు, వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని, పారదర్శక పాలన అందిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి సోనీబి విజయ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## "గోపాల్ రావు పేట"లో

# "రేలా రేలా రేలారే" పాట చిత్రీకరణ

**- గంగాధర్ నాయక్, మౌనిక దీప్తి హీరో హీరోయిన్‌లుగా చిత్రీకరణ**

**- కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ వనజ నరేందర్ రెడ్డి**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద శనివారం రేలా రేలా రేలారే ప్రేమ్ భూక్య గంగాధర్ నాయక్ దర్శకత్వంలో రేలా రేలా రేలారే సమ్మక్క సారక్క పాట చిత్రీకరణను శనివారం గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రేలా రేలా రేలారే ప్రేమ్ సమ్మక్క సారలమ్మ పాటను గద్దెల వద్ద కళాకారులతో కలిసి ఘనంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు ఏగోలపు కొమురయ్య గౌడ్ మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య గౌడ్ జాతీయ యువజన అవార్డు గ్రహీత అల్వాల విష గౌడ సంఘం పాలకవర్గ సంఘం సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గౌడ సంఘం ఉపాధ్యక్షులుబుర్ర గంగయ్య గౌడు సభ్యులు ఏపూరి పరుశురాం గౌడ్ కాసారపు బుచ్చి రాములు గౌడ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ ముంజ శేఖర్ గౌడ్ పొన్నం లింగస్వామి గౌడ్ తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచి మధుసూదన్ రెడ్డి రేండ్ల మల్లేశం డింగిరి రమణచార్యులు రణధీర్ పొన్నం కరుణాకర్ గౌడ్ అల్వాల శంకర్ కొండ తిరుపతి గౌడ్ సుద్దాల నందయ్య కొండపోచాలు ఏపూరి భద్రయ్య ఏపూరి అంజయ్య దుశేటి కృష చారి కొలిపాక మల్లయ్య రేణిగుంట భూమయ్య కొలిపాక నాగరాజు కళాకారులు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్ పనుల్లో తీవ్ర జాప్యం

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**- బీజేపీ నాయకులు**

**సూర్య గన్నేరువరం**



మానకొండూర్ నియోజకవర్గంలో డబుల్ రోడ్ పనులు రెండేళ్లుగా పూర్తి కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆరోపించారు. శని వారం మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నెరవేర్చలేకపోయారని విమర్శించారు. గుండ్లపల్లి-గన్నేరువరం మీదుగా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు రహదారి పనులు పూర్తి చేస్తామని ప్రకటించినా ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. కంకర తేలిన రోడ్డు కారణంగా ప్రమాదాలు జరుగుతున్నా శాశ్వత చర్యలు తీసుకోలేదని తెలిపారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## అనంతగిరి లో అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని అనంతగిరి గ్రామం లోని రెండవ అంగన్వాడీ కేంద్రం లోని పిల్లలకు యూనిఫామ్స్‌లను సర్పంచ్ అరుకాల నవీన్ కుమార్, ఉప సర్పంచ్ తిప్పరవేణి బాలకిషన్ లు కలిసి శనివారం పిల్లలకు అందజేశారు. తోలుత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, వసతులపై అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే పౌష్టిక ఆహారాన్ని పరిశీలించి,క్రమం తప్పకుండా పిల్లలకు అందించాలని సూచించారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను అంగన్వాడీ టీచర్ చాంద్ బి శాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,కేంద్ర ఆయా అనితలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



ఇందిరా నగర్ పెన్షన్ భవన్‌లో జరిగిన శ్రీమతి సావిత్రి బాయి పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు జిల్లా పెన్షనర్ సంఘ అధ్యక్షులు మౌసం అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్స్ బాధ్యులైన p. రామచంద్రం, ఖాజా షాంసుద్దీన్, గునుకుల సత్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, A. రాజమల్లయ్య, గడప కోటేష్ కుమార్, సురేష్, సత్యనారాయణ, వెంకటరమణ పాల్గొన్నారు. స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహనీయురాలు ఘనంగా సావిత్రిబాయి పూలే.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**- నివాళులు అర్పించిన సర్పంచ్,ఉప సర్పంచ్, బిటిఎఫ్ అధ్యక్షులు**

**సూర్య, ఇల్లంతకుంట**



తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే అని గ్రామ సర్పంచ్ గన్నెరం వసంత నర్సయ్య, ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్,రాష్ట్ర బహుజన టీచర్ ఫెడరేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ లు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా హైస్కూల్ లో వున్న ఆమె విగ్రహానికి సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య,ఉప సర్పంచ్ ఎలావేని రమేష్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అన్ని కుల సంఘాల అధ్యక్షులు, జిల్లా, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా లోపాలు సరిదిద్దాలి

**- మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి**

**సూర్య కరీంనగర్**



నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లకు ఇటీవల ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చల్లా హరిశంకర్ మాట్లాడుతూ, ఒకే ఇంటి నంబర్‌కు చెందిన ఓటర్లు వేర్వేరు చోట్ల నమోదు కావడం, ఇతర వార్డుల ఓటర్లు తప్పుగా చేర్చడం, ఇంటి నంబర్లు లేకుండా పేర్లు నమోదు చేయడం వల్ల గందరగోళం నెలకొందని తెలిపారు. డీలిమిటేషన్ నిబంధనల ప్రకారం ఓటరు జాబితాను సరిదిద్ది ఖచ్చితమైన తుది జాబితా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల ఔదార్యం

**సూర్య కరీంనగర్**



స్థానిక అల్గునూర్‌లోని పారమిత విద్యార్థులు తమ ఔదార్యాన్ని మరోసారి నిరూపించారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా, సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా, 6వ నుండి 9వ తరగతులకు చెందిన విద్యార్థులు స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న సుమారు 58 మంది వృద్ధులకు రెండు టేబుళ్లు, 10 లీటర్ల పాలు, అల్పాహారంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు. వృద్ధుల అవసరాలను స్వయంగా తెలుసుకొని, ప్రేమతో సేవ చేయడం ద్వారా విద్యార్థులు మానవీయ విలువలను ఆచరణలో చూపించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సహానుభూతి, బాధ్యతాభావం, సేవా మనస్తత్వాన్ని పెంపొందించిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పారమిత విద్యా సంస్థల అధినేత డా. ఈ. ప్రసాద రావు మాట్లాడుతూ, "సామాజిక స్పృహతో ఎదిగే విద్యార్థులే దేశ భవిష్యత్తు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహద పడతాయి" అని విద్యార్థులను అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి.యూ.ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీకర్, ఉపాధ్యాయులు జి. నాగరాజు, రామాంజన్ రెడ్డి, మాధవి, అమిత్, అలోక్, పి.ఈ.టి. జె. శ్రీనివాస్, వృద్ధాశ్రమం నిర్వాహకుడు వీరమాధవ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి

**సూర్య కరీంనగర్**



సావిత్రిబాయి పూలే 195వ జయంతిని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, బీసీ యువజన సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్లోని శ్రీ రాజ రాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జీవశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ మహిళ ఉపాధ్యాయురాలు దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి సావిత్రిబాయి పూలే మహిళల విద్యాభివృద్ధి, అణగారిన వర్గాల సాధికారతకు చేసిన సేవలను గుర్తు చేశారు. మహిళలు ఆమె ధైర్యం, సేవాభావాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మహిళా స్వేఛకు తొలి గొంతుక సావిత్రిబాయి పూలే


**సూర్య కొత్తపల్లి**



ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్‌లోని విమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.మహిళా విద్య, మహిళా స్వేఛకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ అన్నారు. సావిత్రి బాయి పూలే పేరు మీదుగా ఏర్పాటు చేసిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు సుధాకర్, లెఫ్టినెంట్ సంజీవ్ చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు మరియు కట్ట వేణు మొదలగువారు ప్రసంగించారు.విమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ సభ్యులు ప్రవీణ, కళాజ్యోతి నర్మద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అర్జున్, తిరుపతి, రాజేందర్, వెంకటేశ్వర్లు మరియు కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వక్తల ప్రసంగాలు మహిళా విద్య, మహిళా సాధికారతపై విద్యార్థుల్లో అవగాహన పెంచాయని నిర్వాహకులు తెలిపారు. జాతీయ ఉపాధ్యాయిని దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ, మహిళా స్వేఛ, సమానత్వం, విద్య ప్రాముఖ్య తను మరోసారి సమాజానికి గుర్తు చేసిన కార్యక్రమంగా నిలిచింది.

# స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీ నమలికొండ రమణాచారి స్వామి హాజరై ఆశీర్వచనాలు అందించారు. నూతన ఆలయ అధ్యక్షుడిగా బండి చైతన్య ఎన్నికై దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని యాదగిరిగుట్ట తరహాలో అభివ ృద్ధి చేస్తానని తెలిపారు. భక్తుల సౌకర్యాలు, ఆలయ అభివ ృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు.ఉపాధ్యక్షులుగా ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, కోడం రమేష్, బత్తిని మల్లేశం, సామల గణేష్, సామల రమేష్ ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి ఆనందం, కోశాధికారులుగా సుద్దాల కరుణాకర్, ఆసాని లక్ష్మారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా మచ్చ విజయ్,క్యారం జగత్,సాంస్కృతిక కార్యదర్శులుగా పడిగల రాజు,జూకంటి శివశంకర్,ప్రచార కార్యదర్శులుగా చెన్నమనేని ప్రశాంత్,ఎడమల శ్రీధర్ రెడ్డి. కార్యవర్గ సభ్యులుగా ఎడమల బాల్ రెడ్డి,రంగు అంజయ్య,కొండన్నపేట ఆంజనేయులు,జిందం సంతోష్,దొండడి రమేష్, విశ్వనాథుల రమేష్, పరికిపండ్ల రమేష్ ప్రమాణ స్వీకారం చేశారు.మాజీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. మొదటి కమిటీ అధ్యక్షుడు కోడి అంతయ్య మాట్లాడుతూ 50 రూపాయల సభ్యత్వంతో ప్రారంభమైన కమిటీ 40 వేల రూపాయల వరకు ఎదిగిందని, తన హయాంలో ఆలయ అభివ ృద్ధికి స్వంత ఖర్చుతో అనేక పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యూరియా కొరత అంటూ వస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దు అని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. యాసంగి పంట సాగు కోసం 38 వేల మెట్రిట్ టన్నుల యూరియా మనకు అవసరం ఉంటుందని దీనిలో ఇప్పటికే 15,812 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని వివరించారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్), ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని, ప్రశాంతంగా విడతల వారీగా అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చుని తెలిపారు.ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం,జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి ద ృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# రాబోయే ఎన్నికలకు సిద్ధం

## - భవాని గార్డెన్‌లో పార్టీ కమిటీ సమావేశం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

రామగుండం శాసనసభ్యులు మఖాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పక్షాన తీసుకోవాల్సిన నిర?యాలు, డివిజన్ పరిధిలో పార్టీ పటిష‘తకు అవసరమైన అంశాలపై కార్యకర్తల అభిప్రాయాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం శనివారం రోజున 8వ కాలనీలోని భవాని గార్డెన్‌లో నిర్వహించబడింది.ఈ సమావేశం పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మాజీ కార్పొరేటర్ ముస్తఫా, గట్ల రమేష్, కల్వల లింగస్వామి, పాతిపల్లి ఐలయ్య హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ప్రతి డివిజన్ నుంచి పోటీ చేయదలచిన ఆశావాహులు, డివిజన్ బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు విస్త ృతంగా పాల్గొని తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ నాయక్, చాగంటి శంకర్, చాట్ల సదానందంతో పాటు 14, 15, 16, 17, 18, 19, 20 డివిజన్ల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మంచు ముసుగులో జనజీవనం

గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోవడంతో పాటు తెల్లవారుజామున దట్టమైన పొగ మంచు కమ్మేస్తుంది. ఉదయం 10 అయినా మంచు తెరలు తొలగకపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. రహదారుల పైన కనీసం 10 అడుగుల దూరంలో కూడా ఎదుటి వాహనాలు కనిపించకపోవడంతో హెడ్ లైట్స్ వేసుకొని అతి తక్కువ వేగంతో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. చలి తీవ్రతకు తోడు, పొగ మంచుతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.ఒకవైపు ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రకృతి ప్రేమికులకు ఈ దృశ్యాలు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయి. ఈ అందమైన దృశ్యాలను తమ మొబైల్ ఫోన్లలో బంధిస్తూ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. శనివారం మంచు దుప్పటితో పెద్దపెల్లి పట్టణాన్ని కప్పేసిన దృశ్యాలను “సూర్య” క్లిక్ మనిపించింది.



**సూర్య ఫోటో గ్రాఫర్ పెద్దపల్లి**

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలంలోని మోరపెల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టికాహారం బాలామృతం, గ్రుడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట రాజేం దర్, ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం, సూపర్వైజర్ లావణ్య, ఎం ఎల్ హెచ్ పి అనూష, ఏఎన్ఎమ్ శ్రీశైల, శిరీష, అంగన్వాడీ టీచర్లు సంకోజి పద్మారాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్తలు సత్యవాణి, రేవతి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన పంచాయతీ కార్యదర్శికి ఘన నివాళి

**సూర్య మేడిపల్లి**



సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇతియాజ్ ఇటీవల అకాల మరణం చెందగా శనివారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మేడిపల్లి మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఇంతియాజ్ కు ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఇతిహాజ్ నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా పనిచేసే వ్యక్తి అకాల మరణం చెందడం బాధాకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ ప్రశాంత్, కోశాధికారి ఇళయ చంద్ర, కార్యదర్శులు సంతోష్ కుమార్, మౌనిక, శ్రీనివాస్, వాజీద్, ఇషాక్, లక్ష్మణ్, ఆదిరెడ్డిలు పాల్గొన్నారు.

## బిజెపి నుండి కోరుట్ల రాజ్ కుమార్ సస్పెండ్

**సూర్య మెట్‌పల్లి**

భారతీయ జనతా పార్టీ నుండి కోరుట్ల రాజ్ కుమార్ ను సస్పెండ్, పార్టీ సభ్యత్వం రద్దు చేసినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తెలిపారు. ఈ మేరకు సస్పెండ్ లెటర్‌ను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఆదేశాల మేరకు ఈ నిరయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. హనీట్రాప్ కోరుట్ల రాజ్ కుమార్ వ్యక్తిగత విషయం అని పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన వాడిని కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు.